విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శుక్రవారం 6 జూన్ 2025. 4 పేజీలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రమైన కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెల్లూరు జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ మరియు టీబీ అధికారి షేక్ ఖాదర్ వల్లి తనిఖీ చేసి పలురకాల రికార్డులను పరిశీలించారు.. ఈ సందర్భంగా టిబి ముక్త భారత అభియాన్ అనే అంశాన్ని ఎలా ఎట్లాచేయాలి అని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి తెలియజేయడం జరిగినట్లు ఆయన తెలిపారు,అలాగే సిహెచ్ఓ ల విధి విధానాలను తెలియ జేశారు. అనంతరం ప్రపంచం పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటారు,ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు కూడా పలుపంచుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ విజయ లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ రఘురామయ్య, ఆరోగ్య విస్తరణాధికారి బాలకొండయ్య, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు,ఆశ లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధం కేవలం మాటలకే కాక
జీవన విధానంలో అమలు చేయాలి: ఇంచార్జ్ కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు::ప్లాస్టిక్ నిషేధం కేవలం నినాదంగానే కాకుండా ప్రజలందరి జీవన విధానంలో భాగమయినప్పుడే సత్ఫలితాలు వస్తాయని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె. కార్తీక్అన్నారు. .ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కాలుష్య నియంత్రణ మండలి, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ వారిఆధ్వర్యంలో గురువారంవిఆర్సి సెంటర్ నుండి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. "ప్లాస్టిక్ బ్యాగు వద్దు -క్లాత్ బ్యాగ్ ముద్దు" అనే నినాదాలతో జిల్లా ఇంచార్జి కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ నందన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ అశోక్ కుమార్,డిసిఓ గురప్ప, సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావుల తోడుగా యువతి యువకులు, వివిధ పవర్ ప్లాంట్ కంపెనీఉద్యోగులు, పర్యావరణ ప్రేమికులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ను నిరోధించటానికి అందరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ప్రజారోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ నిషేధానికి అందరూ కలిసికట్టుగా కృషిచేసి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను రెడ్యూస్,రీ యూస్, రీసైకిల్, రీప్లేస్ అనే నాలుగు విధానాలతో కృషి చేయాలన్నారు. రోజు వారీ వినియోగంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కు బదులుగా జూట్,వుడ్ తో చేసిన వస్తువులను ఉపయోగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధం కేవలం నినాదంగానే కాకుండా ప్రజలందరి జీవన విధానంలో భాగమయినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పదివేల చేతి సంచులను నగరంలో ఉచితంగా పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. అదేవిధంగా ర్యాలీలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి తన అభినందనలన్నారు. ఈ ర్యాలీలో జిల్లా స్థాయి అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు వివిధ స్వచ్ఛంద సంస్థల వారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ సంరక్షణలో యువత భాగం కావాలి: ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:: రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని పెంచే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పర్యావరణ సంరక్షణలో యువత భాగం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నెల్లూరు రూరల్ పరిధిలోని నగరవనంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఇన్‌ఛార్జి కలెక్టర్‌కార్తిక్, డీఎఫ్‌వో మహ్మద్ బాషా, ఆర్డీవో అనూష, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నగర కార్పొరేషన్ కమిషనర్ నందన్ తో కలసి మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సమావేశంలోఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పిలుపు మేరకు వన మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఐక్య రాజ్యసమితి జూన్ 5ను ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. ఈ రోజును పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 1 కోటి మొక్కలు నాటడం గొప్ప విషయమని, జిల్లాలో అధికారులు 4.25 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారన్నారు. విద్యా సంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండులు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30.5 శాతం మేర పచ్చదనం ఉందని, ఈ పచ్చదనాన్ని 2047 నాటికి 50 శాతానికి పెంచాలని సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ఒక మొక్క మంచి ఫ్రెండ్‌తో సమానమని, చెట్లు నరకకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాగే నీటి దగ్గరి నుంచి పీల్చే గాలి వరకు కాలుష్యం పెరిగిపోయిన నేపథ్యంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడితే రాష్ట్రం క్లీన్ అండ్ గ్రీన్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇన్ ఛార్జి కలెక్టర్ కార్తిక్ మాట్లాడుతూ.. ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ను నిరోధించటానికి అందరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలన్నారు. ప్రజా రోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్ నిషేధానికి అందరూ కలిసికట్టుగా కృషిచేసి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకుగాను రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్, రీప్లేస్ అనే నాలుగు విధానాలతో కృషి చేయాలన్నారు. రోజు వారీ వినియోగంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కు బదులుగా జూట్,వుడ్ తో చేసిన వస్తువులను ఉపయోగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధం కేవలం నినాదంగానే కాకుండా ప్రజలందరి జీవన విధానంలో భాగమయినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు.అనంతరం పర్యావరణ సంరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విద్యార్థినులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

8న ఆనం వెంకటరెడ్డి
విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఈనెల 8న ఆనం వెంకట్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్క రిస్తున్నట్లు ఆనం రంగ మయూర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు మైపాడు సెంటర్లోని కృష్ణవేణి స్కూల్లో గురువారం సాయంత్రం ఆయన మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హరినాథపురం సెంటర్ సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయం ఎదురుగా ఫ్లైఓవర్ బ్రిడ్జి పనుల నేపథ్యంలో అప్పటివరకు ఉన్న అనం వెంకట్ రెడ్డి విగ్రహాన్ని అక్కడ నుంచి తీసి పక్కన పెట్టారన్నారు.. బ్రిడ్జి పనులు పూర్తి కావడంతో తిరిగి ఆనం వెంకటరెడ్డి విగ్రహాన్ని అక్కడ ప్రతిష్టిస్తున్నామన్నారు.

సర్వేపల్లిలో 1.25 లక్షల
మొక్కలు నాటేందుకు సన్నాహాలు: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిఅందరికీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం ప్లాస్టిక్ పెనుభూతాన్ని తరిమేద్దాం అని అన్నారు. ప్రతి ఒక్కరరరూ మొక్కలు నాటుతామనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ ఏడాది ఒక్కో మండలంలో 25 వేలు చొప్పున సర్వేపల్లిలో 1.25 లక్షల మొక్కలు నాటబోతున్నామన్నారు. సచివాలయ ఉద్యోగులు, అన్ని శాఖల ఉద్యోగులు నాలుగు మొక్కల చొప్పున దత్తత తీసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ చార్జిలు, ప్రజాప్రతినిధులు కూడా ఆ బాధ్యత చేపట్టాల్సిం దేనన్నారు. ఉష్ణోగ్రతలు క్రమేపి పెరిగిపోతున్న క్రమంలో భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని ఓ ఉద్యమంలా చేపట్టాలన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

-ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం కోవూరు మండలం గుమళ్లదిబ్బ గ్రామంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాలలో మొక్కలు నాటారు. పేదల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి వారికి అవసరం అయిన పనులు చేయించుకోవాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో 76 లక్షల వ్యయంతో పాటూరు చేనేత క్లస్టర్ వచ్చిందని వివరించారు. రాబోయే రోజుల్లో ఎస్టీ ప్రజలకు మరింత మేలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామంలో ఎస్టీ ప్రజలు ఎవరైనా ఉండి వారికి పక్కా ఇళ్లు లేకపోయినా, స్థలాలు లేనివారికి తప్పకుండా ఇంటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అలాగే అవినీతికి తావు లేని అభివృద్ధే తమ నినాదమని, సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నాన్నారు. గుమళ్లదిబ్బ గ్రామంలో ప్రధానంగా ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చాయని, సమస్యలను వీలైనంత త్వరగా దశలవారీగా పరిష్కరించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోవురు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

శ్రీ శిరిడి సాయిబాబా కు ప్రత్యేక పూజలు అభిషేకాలు

విశాలాంధ్ర -మనుబోలు: స్థానిక మనుబోలులో శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా యాచవరం గ్రామానికి చెందిన ఆలూరు శంకరయ్య, ఆచారి, రాధమ్మ దంపతులు కుమారుడు చైతన్య ఆచారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

లోక్ సత్తా నేత ఎం. మాలకొండారెడ్డి

విశాలాంధ్ర- జలదంకి: సమాజంలో ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు నిరంతరం కృషి చేయాలని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండారెడ్డి పేర్కొన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని నియంత్రించి సకాలంలో వర్షాలు రావాలంటే ఖచ్చితంగా అడవులను పరిరక్షించుకొని, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేయాలన్నారు. నేడు పట్టణాలన్నీ కాంక్రీట్ జంగిల్ గా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కవర్లను నియంత్రించి గుడ్డ సంచులు, శుభకార్యాలలో విస్తర్లు, అరిటాకులు, దోనెలు వినియోగించాలని, అధికారులు ప్రజాప్రతినిధులు పౌర సంస్థలు ప్రజలను పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంపొందించి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని వారిలో చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు.

నాపై కక్ష సాధిస్తున్నారు

విశాలాంధ్ర-కలువాయి:: కలువాయి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన సంఘటన కు రేవూరు యానాదయ్య అనే వ్యక్తి స్పందించాడు, బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో క్రిస్టియన్ మతం తీసుకున్న వారికి ఎస్సీ మాల అని సర్టిఫికెట్ ఎలా మంజూరు చేశారని కొందరు మహిళలు తహసీల్దార్ ని నిలదీశారు,ఈ విషయమై బాధితుడు రేవూరి యానాదయ్య మాట్లాడుతూ కలువాయి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులపై నేను ఎస్సీ ఎస్టీ కేసు పెట్టానని దురుద్దేశంతో నేను బీసీ -సి అని క్రిస్టియన్ గా కన్వార్ట్ అయ్యానని నాకు నిన్నటి దినం వరకు నాకు కులం సర్టిఫికెట్ ఇవ్వకుండా బాధించారు అని.. అయితే జాయింట్ కలెక్టర్ దగ్గరకు నేను సోమవారం స్పందనకి వెళ్ళగా వెంటనే నాకు కులం సర్టిఫికెట్ ఇవ్వమని చెప్పగా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో నాకు ఎస్సి అని సర్టిఫికెట్ ఇస్తే వాళ్ళు అందరు తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళన చేయడం వాళ్ళ చాతకానితనం అని ఆయన అన్నారు.నేను తహసీల్దార్ కి లక్ష రూపాయలు లంచం ఇచ్చానని అనడం సరైన పద్ధతి కాదని నేను ఇంతవరకు లక్ష రూపాయలు చూడనేలేదుఅని,తహసీల్దార్ ని అలా నిందించడం చాలా బాధాకరమైన విషయం అని రేవూరు యానాదయ్య తెలిపారు.

ఘనంగా పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ప్రపంచ పర్యావరణ దినోత్సవం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని ముత్తుకూరు సచివాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నాగమణి, ఈఓపిఆర్డి హేమంత్ ఒకే అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోలి గర్ల శీను, సుంకర శ్రీనివాసులు, అత్తయ్యగారి ఏడుకొండలు, నడవడి ముత్యం గౌడ్ సచివాలయం ఉద్యోగులు, ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు, జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది, పాల్గొని పర్యావరణ దినోత్సవ యొక్క ప్రత్యేకత వివరించారు. అలాగే దమ్మాయిపాలెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు పడాల నరసారెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి ఎం ఆర్ జి సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కందుకూరు: శుక్రవారం కందుకూరు మండలంలోని ఓగూరు సబ్స్టేషన్ నుంచి వెళ్లే 11 కె.వి పలుకూరు ఫీడర్ నందు లైనుకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించుటకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. ఈ ఫీడర్ల పరిధిలో ఉన్నటువంటి పలుకూరు, పలుకూరు పంచాయతీలోని మిగతా గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్తు వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలన్నారు.

మెడికవర్లో అత్యాధునిక విధానంతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో అత్యాధునిక విధానాలతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ (ఎముక మజ్జ మార్పిడి) చికిత్సలు అందిస్తున్నట్లు హాస్పిటల్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జి. రంగ రామన్ తెలిపారు. బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స ఎవరికి అవసరం, దాని ప్రాముఖ్యత, విధానాలను ఆయన అవగాహన కోసం ప్రజలకు వివరించారు. బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ (ఎముక మజ్జ మార్పిడి) దీన్నే స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ అని కూడా అంటారన్నారు. ల్యుకేమియా, లింఫోమా, మైలోమా, ఎప్లాస్టిక్ ఎనీమియా అనే రకాలుగా పిలవబడే బ్లడ్ క్యాన్సర్ రోగులకు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సలు చేయాల్సి వస్తుందని తెలియజేశారు. చికిత్సలో భాగంగా బ్లడ్ క్యాన్సర్ కారణంగా దెబ్బతిన్న ఎముక మజ్జను ఆరోగ్యకరమైన స్టెమ్ కణాలతో భర్తీ చేయాల్సి ఉంటుందని, భర్తీ అయిన స్టెమ్ కణాలు కొత్త కణాలను ఉత్పత్తి చేసి దెబ్బతిన్న ఎముక మజ్జ పూర్తి ఆరోగ్యకరంగా మారుతుందని పేర్కొన్నారు. ల్యుకేమియా రకంలోని బ్లడ్ క్యాన్సర్లలో అక్యూట్ మరియు క్రానిక్ ల్యుకేమియా క్యాన్సర్లలో కీమోథెరపీ, రేడియేషన్ థెరపీలు ఎముక మజ్జను దెబ్బతీస్తాయని వారికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అందిస్తే వారికి మజ్జ ఆరోగ్యకరంగా మారుతుందని డా రకాల్లోని మల్టిపుల్ మైలోమా క్యాన్సర్ కు ట్రాన్స్ ప్లాంట్ రోగి యొక్క సొంత స్టెమ్ కణాలను ఉపయోగించి ఆటోలోగస్ ట్రాన్స్ప్లాంట్ లేదా దాత నుండి సేకరించిన స్టెమ్ కణాలను ఉపయోగించి అల్లోజెనిక్ ట్రాన్స్ ప్లాంట్ చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఎప్లాస్టిక్ ఎనీమియా అనే రకం సమస్య ఉన్న వారికి ఎముక మజ్జ తగినంత రక్త కణాలను ఉత్పత్తి చేయలేదని అలాంటి వారికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్స చేస్తే ఆరోగ్యకరమైన స్టెమ్ కణాలు ఉత్పత్తి అవుతాయన్నారు. సికిల్ సెల్ ఎనీమియా, తలసేమియా వారికే కాకుండా జన్యుపరంగా సోకే రక్త రుగ్మతలకు కూడా ట్రాన్స్ ప్లాంట్ ఉపయోగపడుతుందని డాక్టర్ రంగ రామన్ తెలియజేశారు. బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్సలు రెండు రకాలుగా చేస్తారని, ఆటోలోగస్ ట్రాన్స్ ప్లాంట్, ఒకటి, అల్లోజెనిక్ ట్రాన్స్ ప్లాంట్ మరొకటని వివరించారు. ఆటోలోగస్ ట్రాన్స్ప్లాంట్ చికిత్సలో రోగి యొక్క స్టెమ్ కణాలను సేకరించి నిల్వచేసి, కీమోథెరపి లేదా రేడియేషన్ థెరపీ తర్వాత నిల్వ చేసిన కణాలను రోగికి తిరిగి ఎక్కిస్తారని అన్నారు. రోగి యొక్క సొంత కణాలను ఉపయోగించడం ద్వారా శరీరం కణాలను స్వీకరిస్తుందన్నారు. అదే అల్లో జెనిక్ ట్రాన్స్ ప్లాంట్ విధానంలో దాత నుండి సేకరించిన స్టెమ్ కణాలతో ఎముక మజ్జను భర్తీ చేస్తామని, ఈ క్రమంలో కణాలను శరీరంచాలా ఆలస్యంగా స్వీకరిస్తుందని పేర్కొన్నారు.బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ చికిత్సలో భాగంగా సేకరించిన స్టెమ్ కణాలను రోగి యొక్క రక్త ప్రవాహంలోకి ఎక్కిస్తామని, తర్వాత ఆ కణాలు ఎముక మజ్జకు చేరుకుని కొత్త కణాలను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తాయన్నారు. చికిత్స తర్వాత రోగి ఇన్ ఫెక్షన్ల బారిన పడకుండా వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తారని, క్రమంగా శరీరంలో రోగ నిరోధక వ్యవస్థ వేగం పుంజుకుంటుందని డాక్టర్ రంగరామన్ వెల్లడించారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ మరియు మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స కోసం ప్రత్యే యూనిట్ అందుబాటులో ఉందని, యూనిట్ అత్యాధునిక సాంకేతికతతో పాటూ అనుభవజ్ఞులైన హెమటో - అంకాలజిస్టులు, ట్రాన్స్ ప్లాంట్ నిపుణులు, సహాయ సిబ్బందిని కలిగి ఉందని గుర్తు చేశారు. మెడికవర్ లో ఇప్పటికే అనేక మందికి ఆటోలోగస్, అల్లో జెనిక్ ట్రాన్స్ ప్లాంట్ చికిత్సలను విజయవంతంగా చేశామని, వారంతా ఇప్పుడు నూతన జీవితాన్ని ఆరోగ్యంగా గడుపుతున్నారని డాక్టర్ రంగరామన్ వెల్లడించారు. కేవలం మెట్రో సిటీలకే పరిమితమైన బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సలు మెడికవర్ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని, రోగులు మెడికవర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర- వలేటివారిపాలెం. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు.గురువారం వలేటివారిపాలెం మండలంలో సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపర్వైజర్ సునీత మేడం అధ్యక్షతన కాకర్లపాలెం అంగన్వాడీ సెంటర్ లో ఈసీసీఈ డే, ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు వన మహోత్సవం సందర్భం గా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకం ను తగ్గించాలని మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అని అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ సునీత,అంగన్వాడీ కార్యకర్త అరుణ,గ్రామస్థులు పాల్గొన్నారు

ఉపాధిహామీ పనులు తనిఖీ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటి వారిపాలెం మండలం లోని సమీర్ పాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ దయాసాగర్ గురువారం తనిఖీ చేశారు. కూలీల హాజరు పట్టికను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకొని పనుల వద్దకూలీలకు వడదెబ్బ తగలకుండా నీరు నీడ, ప్రథమ చికిత్స బాక్స్ ఉండేలా చూడాలని ఆయన ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. ఉపాధి పనులకు ఉదయం6 గంటలకు వచ్చి 10 గంటలకు వరకు కొలతల ప్రకారం పని చేసుకొని గిట్టుబాటు కూలిపొందే విధంగా పని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు

ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత

ప్రతి ఒక్కరికి ఉంది: ఎంపిడిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ప్రకృతి అంటే ఏ ఒక్కరి సొత్తు కాదని,పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఎంపిడిఓ నరేంద్ర దేవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణదినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో ఐటీసీ-ఎంఎస్ కె-మైరాడాసంస్థ వారిసహకారంతో గురువారం అధికారులు సిబ్బందితో కలిసి చుండి ఆదర్శ పాఠశాల,మండలఎంపిడిఓ కార్యాలయం,మరియు ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించిన ఫారం పండ్స్ నందు మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్, చుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్, ఏపీఓ దయాసాగర్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్,ఐటీసీ-మైరాడా-ఎంఎస్ క సంస్థ డిఆర్పీ చినకోటయ్య,సీఏ లు ప్రకాష్, సాయి, ఎన్ఆర్ఈజీ ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,నాయకులు కామినేని అశోక్, మేకల అశోక్, ఉపాధిహామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసన

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్:నెల్లూరు మూల పేటలో బిజెపి నేత మిడతల రమేష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.రాహుల్ గాంధీ పాక్ కోసం మాట్లాడుతున్నారా! భారత్ కోసం మాట్లాడుతున్నారా! ప్రజలకు అర్థం కాక అయోమయంలో ఉన్నారని బిజెపి నేత మిడతల రమేష్ అన్నారు. బ్రిటీష్ వారితో కాంగ్రెస్ వాళ్లు సింహాలు లాగా పోరాడారని రాహుల్ అంటున్నారు. బ్రిటీష్ వారికి సరెండరవ్వబట్టే దేశాన్నీ ముక్కలు చేసిస్వాతంత్రం తీసుకువచ్చారు. ముస్లిం లీగ్ కు మోకరిల్లబట్టే మతం ఆధారంగా దేశం విడిపోయింది. ఇది సింహాల పోరాట ఫలితమా! గ్రామ సింహాల పోరాటమా! ఇప్పుడిప్పుడే ప్రజలకు అర్థం అవుతోంది. ఈ కార్యక్రమంలో పద్మ. నాగేంద్ర సింగ్. చంద్ర .ఏవి సుబ్బయ్య.గండవరం విజయ. కే శివకుమార్. టి శ్రీనివాసులు. పి రామకృష్ణ. ప్రభాకర్. కావటి శిరీష. సునీల్ రెడ్డి. సుబ్బారెడ్డి లక్ష్మణరావు .మునీంద్ర పాల్గొన్నారు

సచివాలయ ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-కలువాయి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కలువాయి లోని సచివాలయం ప్రాంగణంలో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరు కేశవ చౌదరి ఆధ్వర్యంలో మొక్కలను నాటి అందరి చేత పర్యావరణ ప్రతిజ్ఞను చేశారు. అనంతరం వేలూరు కేశవ చౌదరి మాట్లాడుతూ మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యమని అలాంటి పర్యావరణాన్ని సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎస్.కె ఖాజా రసూల్, కలువాయి మండలం టిడిపి మండల అధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, చల్లా రఘురామి రెడ్డి, గడ్డం కిషోర్ రెడ్డి, కలువాయి నీటి సంఘం అధ్యక్షులు చల్ల విజయ భాస్కర్ రెడ్డి, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు జనార్ధన్, నాగులు, రాహుల్ పాల్గొన్నారు.

మనుబోలులో కూటమి సంబరాలు

విశాలాంధ్ర -మనుబోలు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా మనుబోలు జనసేన నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి జనసేన జిందాబాద్ పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జూన్ 4వ తేదీ పీడ విరగడైన రోజుగా మా నాయకుడు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని ఆయన ఆదేశాల మేరకు ఈరోజు సంబరాలు చేసుకుంటున్నామని తెలిపారు జనసేన నాయకులు కార్యకర్తల కష్టం తో వైసిపి ప్రభుత్వాన్ని గద్య దించామని పేర్కొన్నారు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని భరోసా కల్పించారు ఈ కార్యక్రమం లో టి డి పి నాయకులు గ్రామ అధ్యక్షులు సానే వెంకటరమణయ్య, రాజా గ్డే,రవి. మస్తాన్ నాగభూష్మ, జనసేన నీటి సంఘ టిసి నెంబర్ పెనుమాక మహేష్, జాకిర్ బాషా, కాజావలి, మరియు బిజెపి టిడిపి జనసేన నాయకులు అభిమానులు పాల్గొన్నారు

క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర- కలువాయి: కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో శ్రీ నరాల శ్రీనయ్య జ్ఞాపకార్థంగా కలువాయ మండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది. ఈ క్రికెట్ టోర్నమెంట్లో అనంతసాగరం, కలువాయి మండలాల నుండి 20 జట్లు పాల్గొనగా ఫైనల్లో కుల్లూరు జట్టు విజయం సాధించి మొదట బహుమతి గెలుచుకోగా కలవాయి మండల టిడిపి కన్వీనర్ జి వెంకటేశ్వర్ నాయుడు చేతుల మీదగా ట్రోఫీ మరియు 15,116 నగదును కుల్లూరు క్రికెట్ టీంకు అందించడం జరిగినది. రెండవ బహుమతినీ టిడిపి క్లస్టర్ ఇంచార్జి గడ్డం కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీ మరియు 10,116 నగదును అందజేయడం జరిగినది, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా కుల్లూరు టీంకి సంబంధించిన కార్తిక్ కు ?2,000 నగదు బహుమతి పొందారు, ఈ కార్యక్రమంలో, కలవాయి టౌన్ టిడిపి ప్రెసిడెంట్ చిలుకూరి ప్రసాద్, కుల్లూరు టిడిపి ఇన్చార్జి చల్లా రాజేష్ రెడ్డి, టిడిపి నాయకులు గుంజి రవి తెలుగు యువత నాయకులు రవితేజ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు, నరాల సునీల్, శ్రీధర్, ప్రశాంత్, శీను, తదితరులు పాల్గొన్నారు.

ఆపితే ఆగేది కాదు...

ప్రజలలో నాన్న పై ఉన్నఅభిమానం: కాకాణిపూజిత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు జిల్లా వైయస్సా ర్కాంగ్రెస్పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితరెడ్డి. వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి, వాడ వాడల నుండి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి, వారి నిరసనను తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. అరకొరగా పథకాలు అందిస్తూ, ప్రజలను మభ్యపెడుతున్నారు. కూటమి ప్రభుత్వంపై అసంతృప్తితో, ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు నిరసన తెలియజేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతో పాటు శాంతి భద్రతలు ఎక్కడా క్షీణించకుండా సుపరిపాలనను అందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ప్రజలతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమమే వెన్నుపోటు దినం. అధికారులు పరిధి దాటిప్రజలపై నియంతలా ప్రవర్తిస్తున్నారు, ఇది ఎంతవరకు సమంజసం. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుంటే అడుగడుగునా ఆటంకాలు సృష్టించారు.నాయకులు, ప్రజల సమస్యల గురించి మాట్లాడకూడదు అనే విధంగా వీరి వ్యవహారం ఉంది.ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజలు అంతే ఉత్సాహంతో, నిరసన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ప్రజల కోసం పోరాడే వారికి ప్రజలు అండగా నిలుస్తారన్నమాట నిన్న వేలాది మందితో జరిగిన నిరసన కార్యక్రమం ఒక ఉదాహరణ. అధికారులు మీడియాను కూడా అడ్డుకున్న పరిస్థితిని చూశాం. కూటమి ప్రభుత్వంలో పత్రికలకు కూడా స్వేచ్ఛగా వ్యవహరించే పరిస్థితులు లేవా!ప్రజలను, ప్రజల కోసం పోరాడే నాయకులను ఆపేందుకు ప్రయత్నించారు చివరకు, మీడియా గొంతును కూడా నొక్కాలని చూశారు. అంతిమంగా ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రథమం. తమ నిరసనను తెలియజేయడానికి వచ్చిన ప్రజలపై,అధికారులు విరుచుకుపడటం అధికార దుర్వినియోగానికి అద్దం పడుతుంది.నాన్నని జైల్లో పెట్టినా, కార్యకర్తలు, నాయకులను ఇబ్బందులకు గురిచేసినా, కేసులు పెడతా మని భయపెట్టినా, వాటన్నింటిని దాటి నిరసన కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయడం సంతోషాన్ని కలిగించింది. అరెస్టులతో కేసులతో నాన్నపై సర్వేపల్లి ప్రజలకు ఉన్న అభిమానాన్ని ఆపలేరు. నిరసన కార్యక్రమంలో అధికారులు మమ్మల్ని అడుగ డుగున అడ్డుకున్నా, మాకు రక్షణగా సర్వేపల్లి ప్రజలు నిలబడ్డారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కార్యక్రమం చేపట్టలేదని అవహేళనతో అడ్డంకులు సృష్టించినా వారందరికీ ఈ కార్యక్రమం విజయవంతం కావడం చెంపపెట్టు.. మేము కార్యక్రమం చేయగలమనే నమ్మకంతో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీలు మిథున్ రెడ్డికి, గురుమూర్తి కి ధన్యవాదాలు. ప్రజలు చేసిన ఈ నిరసన కార్యక్రమం ప్రభుత్వానికి కనువిప్పు కావాలి. ప్రభుత్వ పెద్దలు ఇకనైనా ఇటువంటి చర్యలకు స్వస్తి పలికి ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని కోరుతున్నాం.ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లెక్కచేయకుండా, మాకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ జీవితాం తం రుణపడి ఉంటాం.వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సర్వేపల్లి ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా

విశాలాంధ్ర-నెల్లూరు: భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అంది స్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

చెన్ను అశోక్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డల ప్రజా పరిషత్ అధ్యక్షులు దివం గత నేత స్వర్గీయ చెన్ను బాలకృష్ణా రెడ్డి ద్వితియ కుమారుడు మండల టిడిపి యువ నేత చెన్నైకు అశోక్ కుమార్ రెడ్డి జన్మదిన వెడుకలను మండలంలోని సిద్దవరం గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో యువత పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సం బరాల నిర్వహించారు. అనంతరం అశోక్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకును కట్ చేసి నాయకులు కార్య కర్తల కు పంచిపెట్టారు. ఈ కార్యక్ర మంలో టిడిపి మండల నాయకులు మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి, కయ్యూరు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కానగల పెంచలయ్య, పరం ధామిరెడ్డి,ఏటూరు శ్రీనివాసులురెడ్డి, బిక్కి రమణ య్య, రాపూరు సొసైటీ సీఈవో సన్ను బోయిన పెం చల నర సింహం(ఎస్ పి) బిక్కి రమణయ్య పెద్ద ఎత్తున టిడిపి గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ప్రిన్స్ పాల్

విశాలాంధ్ర- రాపూరు:రాపూరు సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ బి.క్రృష్ణవేణి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరి గింది ఈ కార్యక్రమంను ఉద్దేశించి విద్యార్థులకు అవగాహన కల్పించా రు ముఖ్యంగా పరిసరాల పరిశుభ్ర త, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ రహిత పర్యావరణ కొసం పాటు పడాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ఎస్ ఆఫిసర్ జి. సాయికిరణ్, అధ్యాపకులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం చేసిన

ప్రతి ఒక్కరికి పాపకన్ను ధన్యవాదాలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులో బుధవారం జరిగిన వెన్నుపోటు దినం కార్యాక్రమం విజయవంతం చెసిన వైఎస్ఆర్ సిపి నాయకుల కు,కార్యా కర్తలు,అభిమానులకు, అత్మీయులకు ప్రతి ఒక్కరికి పేరు, పేరున ధన్యవాదాలు చెప్పిన రాపూ రు మండల స్థానికులు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపక న్ను మధుసూదన్ రెడ్డి.రాబోవు రోజుల్లో పార్టీ కార్యక్రమాల్లో వైఎ స్సార్ సీపీ కుటుంబ సభ్యులు మరింత చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు.కార్యక్రమ విజయవంతంలో కీలకపాత్ర పోషిం చిన మీడియా వారికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

-ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈవో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్లాస్టిక్ రహిత సమాజంకోసం ప్రతి ఒక్కరుకృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్నితిరస్కరించడానికి, తగ్గించడాకి, పునర్వినియోగం చేయడానికి, రీసైకిల్ చేయడానికి పునరాలోచించడానికి కృషి చేయాలన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్లాస్టిక్ సమస్య పరిష్కారం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీలను సమీకరించడానికి ఈ ప్రత్యేక రోజు ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం నేతృత్వంలోని బీట్ ది ప్లాస్టిక్ పొల్యూషన్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని సిఇఒ పేర్కొన్నారు.అదాని కృష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఉద్యోగులు పోర్ట్ పరిసర ప్రాంతంలో మొక్కలను నాటారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ పర్యావరణ శాఖ నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు సిఇఒ బహుమతులు అందజేశారు. బీట్ ద ప్లాస్టిక్ పొల్యూషన్ అనే ఈ సంవత్సరం ఇతివృత్తం ఆధారంగా పోటీలు నిర్వహించడంతోపాటు ఉద్యోగులు కార్మికులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ఏడాది పూర్తి విపిఆర్ నివాసంలో సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తెలుగుదేశం, బిజేపీ, జనసేన పార్టీల కూటమి 2024లో ప్రభంజనం సృష్టించి 164 సీట్లు సాధించించి. నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డి భారీ విజయం నమోదు చేయగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు బెజవాడ వంశీరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబరాలు చేశారు. విపిఆర్ నివాసంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ వేమిరెడ్డి దంపతులు కేకు కట్ చేసి నాయకులకు పంచారు. అలాగే టీడీపీ నాయకులు డేవిడ్ జాన్ ఆధ్వర్యంలో ఆయన అనుచరులు 25 కేజీల కేకును ఏర్పాటు చేయగాఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ కట్ చేసి నాయకులకు పంచారు. చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు, రాష్ట్రం సుభిక్షంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బుచ్చిరెడ్డిపాలెం అర్బన్, రూరల్ మండలఅధ్యక్షులు గుత్తాశ్రీనివాసరావు, బెజవాడ జగదీష్ లతో పాటు కోవూరు నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీకి భారీ షాక్ ఇస్తున్న వైసీపీ ముఖ్య నేతలు

విశాలాంధ్ర- కావలి: కావలి నియోజకవర్గంలో వైసీపీ కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుంది. వైసీపీ ముఖ్య నేతలు వైసీపీ కి భారీ షాక్ ఇస్తున్నారు. వైసీపీ ముఖ్య నేతలు త్వరలో వైసీపీ ని వీడి టీడీపీ లో చేరబోతున్నారు. జడ్పీటీసీ, ఎంపీపీ, గ్రామ సర్పంచులు భారీగా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ఆధ్వర్యంలో దగదర్తి జెడ్పిటిసి తాళ్లూరి స్వరూపారాణి, ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు, తాళ్లూరి రవి నాయుడు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి. ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దగదర్తి మండలం నుండి 8 మంది ఎంపీటీసీ సభ్యులు, పలువురు గ్రామ సర్పంచులు సైకిల్ బాట పట్టనున్నట్లు సమాచారం.

నేటినుంచి మెగా డిఎస్సీ

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లాలో మెగా డిఎస్సీ - 2025 పరీక్షలు శుక్రవారం నుంచి మొదలుకానున్నాయి. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్ అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు డిఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 8 పరీక్షా కేంద్రాల్లో 31221మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎండతీవ్రత దృష్ట్యా అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు,అవసరమైన మందులను పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. పరీక్షలు పూర్తిగా కంప్యూటర్‌పై ఆన్‌లైన్‌లో జరుగుతున్నందున పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. విద్య, పోలీసు,రెవెన్యూ,మెడికల్, విద్యుత్‌శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంతవాతావరణంలో నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలను అమనుతించరని చెప్పారు. నిర్దిష్ట సమయానికి కంటే 90 నిమిషాల ముందుగా పరీక్షా కేంద్రంలోనికి అభ్యర్థులను అనుమతిస్తామని, విద్యార్థులు నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

అభ్యర్థుల సందేహాలకు హెల్ప్ డెస్క్ నెంబర్లు ఏర్పాటు

డీఎస్సీ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే 6281704160 , 8121947387, 8125046997 , 9398810958, 7995649286, 7995789286, 9963069286, 7013837359 నెంబర్లలో సంప్రదించాలని ఇన్‌చార్జి కలెక్టర్ కార్తీక్ తెలిపారు. అలాగే అభ్యర్థుల హాల్‌టికెట్లలో ఏవైనా చిన్నచిన్న తప్పులుంటే సరిచేసేలా పరీక్షా కేంద్రాల వద్ద చర్యలు చేపట్టినట్లు చెప్పారు. హాల్‌టికెట్లలో ఫొటోలు లేనివారు రెండు పాస్‌ఫొటోలు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులందరూ హాల్‌టికెట్‌తో పాటు ఏద్కెనా ఒక గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయ భాస్కర్‌రావు, డిఇవో బాలాజీరావు, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత, కావలి, నెల్లూరు ఆర్డీవోలు వంశీకృష్ణ,అనూష తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటుకు జగన్ బ్రాండ్ అంబాసిడర్

: నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కుట్రలు, కుతంత్రాలు, వెన్నుపోటుకు జగన్మోహన్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు. వెన్నుపోటు అనే పదాన్ని ఉచ్చరించే అర్హత జగన్‌కి గానీ వైస్సార్సీపీ నేతలుగాని లేదని అయన వ్యాఖ్యానించారు. నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్ లో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తుంటే దాన్ని వెన్నుపోటు అంటావా అంటూ అయన ప్రశ్నించారు. జన్మనిచ్చిన తల్లికి, తొడ బుట్టిన చెల్లికి వెన్నుపోటు పొడిచిన నీచుడు జగన్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వెన్నుపోటు దినానికి పిలుపునిచ్చిన జగన్.. వెళ్లి బెంగుళూరు ప్యాలెస్ లో కూర్చుకున్నాడని ఏద్దేవా చేశారు. వై ఎస్ వివేకానందా రెడ్డిని గొడ్డలి పోటు పొడిచింది ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు.. ఉండవల్లి అరుణ్ కుమార్, వైఎస్ ఆత్మ కేవీపీ, సూరీడు లను వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారుఆస్తి కోసం షర్మిలను ఇంటి నుంచి గేంటేసివెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైస్సార్సీపీ పనికిమాలిన పార్టిగా కోటంరెడ్డి అభివర్ణించారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని కోటంరెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డికి సిగ్గులేకుండా స్టేట్మెంట్స్ ఇస్తే.. వాటిని వైస్సార్సీపీ నేతలు మూరు?లు లాగా ఫాలో అవుతున్నారని మండిపడ్డారు. వైస్సార్ ను అభిమానించే నేతలు ఒక్కరైనా వైసీపీలో ఉన్నారా అని అయన ప్రశ్నించారు. వారందరిని జగన్ వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. రౌడీ షీటర్స్ ని పరామర్శించేందుకు వెళ్లిన జగన్ ని రౌడీషీటర్ అనాలా..? శాడిస్ట్ అనాలా అని ప్రశ్నించారు. జిల్లాలో ఉండే వైస్సార్సీపీ నేతలకు దమ్ము ధైర్యం ఉంటె తన ప్రశ్నలకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో మామిడాల మధు, పిట్టి సత్యనగేశ్వర రావు, కువ్వరపు బాలాజీ, తంబి సుజన్ కుమార్, అంచురు శ్రీనివాసులు నాయుడు,సుభాన్ భాష పీరిగల నవీన్, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి:డిఎం

మొక్కలు నాటిన ఆర్టీసీ సిబ్బంది

విశాలాంధ్ర - దగదర్తి : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ గ్యారేజ్ లో మెకానికల్ సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డియం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతీ సందర్భంలోనూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎదుర్కొందాం' అనే నినాదంతో 2025 పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈసందర్భంగా ఐదు 'ఆర్' ల కార్యక్రమాన్ని పాటించాలని, అవి రెఫ్యూస్, (ప్లాస్టిక్ వాడకాన్ని తిరస్కరించు)టీ రెడ్యూస్ (తప్పనిసరిగా వాడాల్సి వస్తే తగ్గించు)టీ రీయూస్ (వాడిన దానినే మళ్ళీ, మళ్లీ వాడు)టీ రిసైకిల్ (వాడిన దానిని పారవేయకుండా ముడి పదార్థంగా మార్చి కొత్త ఉత్పత్తిని తయారుచేయి)టీ రీథింక్ (మీరు ప్లాస్టిక్ వాడటానికే ముందే ఒకటికి, రెండు సార్లు ఆలోచించండి) ఈ ఐదు 'ఆర్'లను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యస్కె ఖాదర్ మొహిద్దీన్, సూపెర్వైసర్లు రత్నం, రవిప్రకాష్, జనార్దన్ రావు, ఉద్యోగ సంఘు నాయకులు కలాం, రాంబాబు, గౌస్ మొహిద్దీన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కామ్రేడ్ పాలస్ వర్ధంతి

విశాలాంధ్ర-కందుకూరు: కమ్యూనిస్టు పోరాట ఉద్యమ ముద్దుబిడ్డ తుది శ్వాస వరకు నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం శ్రమించిన కార్మిక నేత కామ్రేడ్ సుదర్శ పాలస్ వర్ధంతి కార్యక్రమం ఈనెల 6 శుక్రవారం ఉదయం 10 గంటలకు కందుకూరు సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఒక ప్రకటన ద్వారా తెలిపారు సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పేద వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు